# S.S.C. PUBLIC EXAMINATIONS - 2024-25

# TELUGU

**(Second Language)**

**సమయం : 3 గంటలు 15 నిమిషాలు** **గరిష్ఠ మార్కులు : 100**

**సూచనలు :**
1. ప్రశ్న పత్రంలో నాలుగు విభాగాలు ఉంటాయి.
2. ప్రశ్న పత్రం చదువుకోవడానికి 15ని.లు, జవాబులు రాయడానికి 3.00 గం॥ సమయం కేటాయించబడింది.
3. అన్ని ప్రశ్నలకు సమాధానాలు సమాధాన పత్రం [Main Answer Book] లోనే రాయాలి.
4. సమాధానాలు స్పష్టంగా, గుండ్రంగా రాయాలి.

## విభాగము - I

**ఈ క్రింది పద్యాలలో ఒకదానికి ప్రతిపదార్థం రాయండి.** **12 × 1 = 12 మా**

1) <u>ధరణి</u> మనకు రక్ష (గీత గీసిన పదము యొక్క అర్థాన్ని ఇచ్చిన పదాలలో గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| భూమి | నింగి | రసాతలం |

2) రేష్మ పాఠం చదివింది. (ఈ వాక్యం ఏ కాలానికి చెందినదో గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| భవిష్యత్కాలం | భూతకాలం | వర్తమానకాలం |

3) రమ ఎక్కడ ఉన్నది ? (ఈ వాక్యం ఏ అర్థాన్ని తెలిపే వాక్యమో గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| ప్రార్థనార్థక వాక్యం | విధ్యర్థక వాక్యం | ప్రశ్నార్థక వాక్యం |

4) <u>కరం</u>తో పని చేస్తాము. (గీత గీసిన పదానికి ఈ కింది వానిలో సరిపోయే పర్యాయ పదాన్ని గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| చేయి | కాలు | తల |

5) అందరు <u>ధర్మం</u> ఆచరించాలి. (గీత గీసిన పదానికి కింద ఇచ్చిన పదాలలో వికృతి పదం గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| దెమ్మం | దమ్మం | దొమ్మం |

6) మానవుడు <u>విద్దె</u> నేర్వాలి. (గీత గీసిన పదానికి కింద ఇచ్చిన పదాలలో ప్రకృతి పదాన్ని గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| వైద్య | వద్దె | విద్య |

7) సీత పూలను కోసింది. (ఈ వాక్యంలోని నామవాచక పదాన్ని గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| కోసింది | సీత | పూలను |

8) <u>గురువు</u> పాఠం బోధించాడు. (గీత గీసిన పదానికి బహువచన రూపాన్ని గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| గురువుడు | గురువులు | గురువము |

9) నేను గుడికి వెళ్లాను – (ఈ వాక్యం ఏ పురుషకు చెందినదో గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| ప్రథమ పురుష | ఉత్తమ పురుష | మధ్యమ పురుష |

10) నీటికి నిలయమైనది – అనే వ్యుత్పత్త్యర్థం గల పదాన్ని గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| దాశరథి | జలనిధి | తపోనిధి |

11) మా పొలంలో బంగారం పండింది – (ఇది ఏ అలంకారానికి చెందినదో గుర్తించి వ్రాయండి)

| | | |
|---|---|---|
| అతిశయోక్తి | ఉపమ | వృత్త్యనుప్రాస |

12) ఇంటిల్లిపాది (సొంత వాక్యం వ్రాయండి)

## విభాగము - II

**13. ఈ క్రింది పేరా చదివి, ప్రశ్నలకు అడిగిన విధంగా సమాధానాలు వ్రాయండి. 4 × 2 = 8 మా**

మనం నిత్యం సూర్యుణ్ణి చూస్తూనే ఉంటాం. సూర్యుడు లోకానికి వెలుగును ప్రసాదిస్తాడు. వెలుగును ప్రపంచానికంతా ఒకే రీతిలో ఇస్తాడు. సూర్యునికి తారతమ్యాలు తెలియవు. ప్రాంతీయ భేదాలు కనిపించవు. కుల మత తేడాలు కనిపించవు. మానవుడు కూడా భేదభావం చూపకుండా తోటివారికి సాయపడాలి. మానవులంతా సూర్యుణ్ణి ఆదర్శంగా తీసుకోవాలి.

**ప్రశ్నలు :**

అ) ప్రపంచానికంతా – దీనిని విడదీయండి.

ఆ) "నిత్యం" – దీనికి వ్యతిరేకపదం రాయండి.

ఇ) 'రీతి' దీనికి బహువచన రూపం ఏది ?

ఈ) కులమతాలు – ఇది ఏ సమాసము ?

**14. ఈ క్రింది పరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు జవాబులు వ్రాయండి. 4 × 2 = 8 మా**

ధర్మరాజు వేద వేదాంగాలను చదివి, రాజసూయాది సత్క్రతువులను సాగించాడు. తాత – తండ్రులు నేర్పిన క్షాత్ర ధర్మాన్ని పాటించడంకోసం శాంతిని కోరుతున్నాడు. యుద్ధం చేయడం క్షాత్ర ధర్మం. శత్రువులకు భయపడి పారిపోవడం వీరధర్మం కాదు. ప్రజలు ధర్మమార్గం తప్పకుండా చూడవలసిన ప్రభువు తాను ముందుగా ధర్మవర్తనుడు కావాలి. ధర్మవ్రతులనే న్యాయాధిపతులుగా నియమించుకోవాలి. క్రూరులను కఠినంగా శిక్షించాలి. కౌరవులు చేయని పాపకార్యం లేదు.

**ప్రశ్నలు :**

అ) ధర్మరాజు ఏమి కోరుకుంటున్నాడు ?

ఆ) ప్రభువు ఎలా ఉండాలి ?

ఇ) ఎవరిని న్యాయాధిపతులుగా నియమించుకోవాలి ?

ఈ) ఎవరిని కఠినంగా శిక్షించాలి ?

**15. ఈ క్రింది అపరిచిత గద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సరైన సమాధానాలు గుర్తించి వ్రాయండి. 4 × 2 = 8 మా**

వ్యాస మహర్షి సంస్కృత భాషలో మహాభారతాన్ని రచించారు. మహాభారతంలో మొత్తం 18 పర్వాలు ఉన్నాయి. తెలుగులో మహాభారతాన్ని కవిత్రయం అనువదించారు. కవిత్రయంలో మొదటి వాడు నన్నయ, కవిత్రయంలో రెండవ వాడు తిక్కన. చివరి వాడు ఎఱ్ఱన. తిక్కన మహాభారతంలో పదిహేను పర్వాలను అనువదించాడు. మహాభారతం పంచమవేదంగా కీర్తిపొందింది. నన్నయకు 'ఆదికవి' అనే బిరుదు ఉంది.

**ప్రశ్నలు :**

అ) తెలుగులో ఆది కవి ఎవరు ?

ఎ) నన్నయ  బి) ఎఱ్ఱన  సి) తిక్కన  డి) పోతన

ఆ) వ్యాసుడు మహాభారతాన్ని ఏ భాషలో రాశాడు ?

ఎ) కన్నడ భాష    బి) సంస్కృత భాష    సి) తమిళ భాష    డి) తెలుగు భాష

ఇ) పంచమ వేదంగా కీర్తి పొందిన గ్రంథం ఏది ?

ఎ) రామాయణం    బి) మహాభాగవతం    సి) మహాభారతం    డి) ఉపనిషత్తులు

ఈ) కవిత్రయంలో రెండవ వాడు ఎవరు ?

ఎ) నన్నయ    బి) ఎఱ్ఱన    సి) వ్యాసుడు    డి) తిక్కన

**16. క్రింది పరిచిత పద్యాన్ని చదివి, ప్రశ్నలకు జవాబులు వ్రాయండి.** **4 × 2 = 8 మా**

అతిథిజనంబుల భక్తిన్
సతతముఁ బూజించి యుచిత సత్కారము లు
న్నతి నడుపు సజ్జనులు శా
శ్వతకీర్తులు ధరణిఁబడయఁజాలుదురనఘా !

**ప్రశ్నలు :**

అ) ఎవరిని భక్తితో పూజించాలి ?

ఆ) ధరణిపై ఎవరు శాశ్వత కీర్తిని పొందుతారు ?

ఇ) "ధరణి" దీనికి లఘువు, గురువులను గుర్తించండి.

ఈ) సత్కారము – దీనికి బహువచన రూపం రాయండి.

**17. ఈ క్రింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇవ్వబడిన ప్రశ్నలకు సరైన సమాధానాన్ని గుర్తించి వ్రాయండి.** **4 × 2 = 8 మా**

తన కోపమె తన శత్రువు
తన శాంతమె తనకు రక్ష దయ చుట్టంబౌ
తన సంతోషమె స్వర్గము
తన దుఃఖమె నరకమండ్రు తథ్యము సుమతీ !

**ప్రశ్నలు :**

అ) తనకు శత్రువు ఏది ?

ఎ) తన కోపము    బి) తన స్వర్గము    సి) తన శాంతము    డి) తన దుఃఖము

ఆ) తనకు రక్ష ఏది ?

ఎ) తన కోపము    బి) తన శాంతము    సి) తన ధర్మము    డి) తన దుఃఖము

ఇ) స్వర్గము వంటిది ఏది ?

ఎ) తన దుఃఖమే    బి) తన కోపమే    సి) తన సంతోషమే    డి) తన చుట్టమే

ఈ) ఈ పద్యం ఏ శతకంలోనిది ?

ఎ) వేమన శతకం    బి) కుమార శతకం    సి) భాస్కర శతకం    డి) సుమతీ శతకం

## విభాగము - III

**ఈ క్రింది ప్రశ్నలకు నాలుగైదు వాక్యాలలో సమాధానాలు వ్రాయండి.** **6 × 4 = 24 మా**

18. మీ దృష్టిలో మహాత్ములంటే ఎవరు ?

19. మాట తిరుగులేనివారు ఎవరు ? ఎందుకట్లా అని ఉంటారు ?

20. క్రయపత్రం అంటే ఏమిటి ? ఏ సందర్భాల్లో దీన్ని ఉపయోగిస్తారు ?

21. రాయబారం అంటే ఏమిటి ? యుద్ధ నివారణ కోసం రాయబారిగా వెళ్ళేవారికి ఉండాల్సిన లక్షణాలు ఏవి ?

22. కంచెర్ల గోపన్న 'రామదాసు'గా ఎలా ప్రసిద్ధి చెందాడు ?

23. గౌతమ బుద్ధుని గుణాలను గురించి రాయండి.

## విభాగము - IV

**ఈ క్రింది ప్రశ్నల్లో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానం వ్రాయండి.**

**1 × 8 = 8 మా**

24. "నవోదయం" అనే పాఠ్యాంశం ద్వారా నీవేమి గ్రహించావో వ్రాయండి.

**(లేదా)**

మీరు ఎవరిని ప్రత్యక్ష దైవాలుగా భావిస్తారు ? ఎందుకు ? సొంత మాటల్లో వ్రాయండి.

**ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా వ్యాసరూప సమాధానం వ్రాయండి.**

**1 × 8 = 8 మా**

25. రాతి బసవడు అసలు పేరు ఏమిటి ? ఆయన విద్యాభ్యాసం ఎలా జరిగింది ?

**(లేదా)**

జానపద నృత్య సంగీతాలలోని గొప్ప ధనాన్ని వివరించండి.

**ఈ క్రింది ప్రశ్నలలో ఏదైనా ఒక ప్రశ్నకు పది వాక్యములు మించకుండా సమాధానం వ్రాయండి.**

**1 × 8 = 8 మా**

26. ఇతరుల మేలు (పరహితం) కోరడం ఆవశ్యకతను వివరిస్తూ మిత్రునికి లేఖ వ్రాయండి.

**(లేదా)**

చదువులో వెనకబడిన మిత్రుణ్ణి నిరుత్సాహపడగూడదని ప్రోత్సహిస్తూ మిత్రునికి లేఖ వ్రాయండి.

# S.S.C. Public Examinations - Second Language (Telugu)

# BLUE PRINT FOR MODEL PAPER - 2024-25

**SUBJECT : TELUGU** **Max. Marks : 100** **Time : 3 Hrs. 15 Mins**
**(Second Language)**

## విద్యా ప్రమాణాల భారత్వ పట్టిక

| క్ర. సం. | విద్యా ప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | అవగాహన - ప్రతిస్పందన | 40 | 40% |
| 2. | వ్యక్తీకరణ | 40 | 40% |
| | సృజనాత్మకత | 8 | 8% |
| 3. | భాషాంశాలు | 12 | 12% |
| | **మొత్తం** | **100** | **100%** |

## ప్రశ్నలరూప భారత్వ పట్టిక

| క్ర. సం. | ప్రశ్నల రకము | ప్రశ్నల సంఖ్య | కేటాయించిన మార్కులు | శాతం |
|---|---|---|---|---|
| 1. | వ్యాసరూప ప్రశ్నలు | 3 | 3×8=24 | 24% |
| 2. | లఘు సమాధాన ప్రశ్నలు | 6 | 6×4=24 | 24% |
| 3. | అతి లఘు ప్రశ్నలు | 5 | 5×8=40 | 40% |
| 4. | లక్ష్యాత్మక ప్రశ్నలు | 12 | 12×1=12 | 12% |
| | **మొత్తం** | **26** | **100** | **100%** |

## ప్రశ్నల కఠిన స్థాయి విశ్లేషణ భారత్వ పట్టిక

| క్ర. సం. | విద్యాప్రమాణాలు | మార్కులు | శాతం |
|---|---|---|---|
| 1. | కఠినం | 25 | 25% |
| 2. | సాధారణం | 50 | 50% |
| 3. | సులభం | 25 | 25% |
| | **మొత్తం** | **100** | **100%** |

## ప్రశ్నల వారీ సమయ విభజన

| క్ర. సం. | ప్రశ్న సంఖ్య | ప్రశ్నలు స్వభావం | సమయం |
|---|---|---|---|
| 1. | 1-12 | లక్ష్యాత్మక ప్రశ్నలు | 20 ని॥ |
| 2. | 13-17 | అతి లఘు ప్రశ్నలు | 40 ని॥ |
| 3. | 18-23 | లఘు ప్రశ్నలు | 40 ని॥ |
| 4. | 24-26 | వ్యాసరూప ప్రశ్నలు | 80 ని॥ |
| ప్రశ్నాపత్రం చదువుటకు కేటాయించిన సమయం | | | 15 ని॥ |
| **మొత్తం సమయం** | | | **గం. 03 - 15 ని॥** |

# 10వ తరగతి - ద్వితీయ భాష తెలుగు నిర్ధిష్ట ప్రశ్న పత్ర ప్రణాళిక - 2024-25

| క్రమ | విద్యా ప్రమాణాలు | అవగాహన - ప్రతిస్పందన | | | | వ్యక్తీకరణ–సృజనాత్మకత | | | | భాషాంశాలు | | | మొత్తం | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| సంఖ్య | పాఠ్యాంశాలు | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య | వ్యాస | లఘు | లక్ష్య | వ్యాస | లఘు | అతి లఘు | లక్ష్య |
| **1.** | పరిచిత పద్యం – ప్రశ్నలు | – | – | 1(8) | – | 1(8) | 2(4) | – | – | – | – | – | 1(8) | 2(4) | 1(8) | – |
| **2.** | పరిచిత గద్యం – ప్రశ్నలు | – | – | 1(8) | – | 1(8) | 2(4) | – | – | – | – | – | 1(8) | 2(4) | 1(8) | – |
| **3.** | అపరిచితపద్యం | – | – | 1(8) | – | – | – | – | – | – | – | – | – | – | 1(8) | – |
| **4.** | అపరిచితగద్యం | – | – | 2(8) | – | – | – | – | – | – | – | – | – | – | 2(8) | – |
| **5.** | ఉపవాచకం | – | – | – | – | – | 2(4) | – | – | – | – | – | – | 2(4) | – | – |
| **6.** | లేఖారచన | – | – | – | – | 1(8) | – | – | – | – | – | – | 1(8) | – | – | – |
| **7.** | వ్యాసములు | – | – | – | – | – | – | – | – | – | – | – | – | – | – | – |
| **8.** | భాషాంశాలు | – | – | – | – | – | – | – | – | – | – | 12(1) | – | – | – | 12(1) |
| | మొత్తం | – | | 40 | – | 24 | 24 | – | – | – | – | 12 | 24 | 24 | 40 | 12 |
| | | **40** | | | | **48** | | | | **12** | | | **100** | | | |

# ప్రశ్న పత్ర నిర్మాణం - ప్రశ్నలవారీ విశ్లేషణ

| క్రమ సంఖ్య | ప్ర.సం. | ప్రశ్నల విశ్లేషణ | మార్కులు |
|---|---|---|---|
| 1. | 1 - 12 | భాషాంశాలు-పదజాలం-వ్యాకరణాంశముల నుండి ఏకపద, ఏకవాక్య రూప ప్రశ్నలు - వీటిలో - పదాలు-అర్థాలు - కాలాలు, వాక్య భేదాలు, పర్యాయ పదాలు, ప్రకృతి-వికృతులు, భాషాభాగాలు, వచనాలు, పురుషలు, వ్యుత్పత్త్యర్థక పదం, అలంకారాన్ని గుర్తించడం, సొంత వాక్యం ఉంటాయి. | 12 |
| 2. | 13 | పేరాగ్రాఫ్ నుండి 4 ఏకపద / ఏకవాక్యములకు సంబంధించిన ప్రశ్నలు ఇవ్వబడతాయి. (వ్యతిరేక వచనాలు, పురుషలు, వ్యుత్పత్త్యర్థక పదం, గురు, లఘువులను గుర్తించడం, అలంకారాన్ని గుర్తించడం, సొంతవాక్యం ఉంటాయి. | 8 |
| 3. | 14 | <u>ఒక</u> పరిచిత గద్యం నుండి 4 అతిలఘు ప్రశ్నలు ఇవ్వబడతాయి. | 8 |
| 4. | 15 | <u>ఒక</u> అపరిచిత గద్యం నుండి 4 అతిలఘు ప్రశ్నలు ఇవ్వబడతాయి. | 8 |
| 5 | 16 | <u>ఒక</u> పరిచిత పద్యం నుండి 4 అతిలఘు ప్రశ్నలు ఇవ్వబడతాయి. | 8 |
| 6 | 17 | <u>ఒక</u> అపరిచిత పద్యం నుండి 4 అతిలఘు ప్రశ్నలు ఇవ్వబడతాయి. | 8 |
| 7 | 18-23 | పద్య, గద్య, ఉపవాచకముల నుండి లఘుప్రశ్నలు,<br>18-19 పద్యభాగం<br>20-21 గద్యభాగం<br>22-23 ఉపవాచకం | 24 |
| 8 | 24 | పద్య భాగం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇస్తారు. వాటిలో ఒకదానికి వ్యాస రూప సమాధానం రాయాలి. | 8 |
| 9 | 25 | గద్య భాగం నుండి రెండు వ్యాసరూప ప్రశ్నలు ఇస్తారు. వాటిలో ఒక దానికి జవాబు రాయాలి. | 8 |
| 10 | 26 | సృజనాత్మక ప్రశ్నలలో భాగంగా రెండు లేఖలను ఇస్తారు. వాటిలో <u>ఒక</u> దానికి జవాబు రాయాలి. | 8 |